క్లుప్తంగా

సీఎంను కలిసిన కంది రవిశంకర్



సీఎంను కలిసిన కంది రవిశంకర్

ఒంగోలు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలో శుక్రవారం రవిశంకర్ గ్రూప్ చైర్మన్ కంది రవిశంకర్ కలుసుకున్నారు. కొద్దిసేపు పలు విషయాలపై చర్చించినట్లు పేర్కొన్నారు.

వెంకటేశ్వరుని దర్శించుకున్న డీఆర్‌ఓ



వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న డీఆర్‌ఓ శ్రీలత, తహసీల్దార్ ఆశా జ్యోతి

మద్దిపాడు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మల్లవరం వెంకటేశ్వరసామిని డీఆర్‌ఓ శ్రీలత శుక్రవారం ఉదయం దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు నారాయణం వెంకటాచార్యులు రాజశేఖరాచార్యులు ఆలయ మర్యాదలు నిర్వహించి పూర్ణకుంభంతో ఆమెను సాదరంగా ఆలయంలోకి ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం స్వామివారి శేష వస్త్రాలు ఆమ్మవారి శేష వస్త్రాలు ప్రసాదం అందించారు. డీఆర్‌ఓ వెంట వారి కుటుంబ సభ్యులు, తహసీల్దార్ ఆశాజ్యోతి, ఆలయ కమిటీ చైర్మన్ నారా నాగిరెడ్డి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపు విజయవంతం



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ సుందర్‌రావు

ఒంగోలు టౌన్: నగరంలోని తూర్పు కమ్మపాలెంలో ఆలూరి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును శుక్రవారం నిర్వహించారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ ఏవీ సుందర్‌రావు, గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, జనరల్ మెడిసిన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలను ఉచితంగా చేశారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏవీ సుందర్‌రావు మాట్లాడుతూ తమ హాస్పిటల్ ద్వారా ఉచిత క్యాంపులను కొనసాగించనున్నట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాతులూరి నరసింహమూర్తి పర్యవేక్షించారు.

కోవిడ్ జాగ్రతలు పాటించండి



డీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజ్యలక్ష్మి

ఒంగోలు టౌన్: రోజురోజుకు కోవిడ్ ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు కోవిడ్ జాగ్రతలను పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యస్. రాజ్యలక్ష్మి సూచించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి పండగ సందర్భంగా షాపింగ్ మాల్స్, దేవాలయాలు, సినిమా హాళ్లకు వెళ్లే సమయంలో ప్రజలు జాగ్రతగా ఉండాలన్నారు. అలాగే పండుగకు ఊరికి వెళ్లే సమయంలో రైలు, బస్సుల్లో ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా మాస్క్ ధరించాలన్నారు. జనవాసాల్లో గుమిగూడిన చోట వెళ్లకుండా దూరంగా ఉండాలని, తరచుగా చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు ఉంటే దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాల కానీ, జిల్లా సర్వజన ఆసుపత్రిలో కానీ నిపుణులైన వైద్యులను సంప్రదించి తగిన వైద్య పరీక్షలను చేయించుకోవాలని చెప్పారు.

ఘనంగా కూడారై మహోత్సవం

ఒంగోలు మెట్రో: సంతపేట సాయిబాబా మందిరంలో వెలసిన వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం కూడారై మహోత్సవం ఘనంగా జరిగింది. తిరుప్పావై 27వ పాశురం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గోదాదేవి అమ్మవారి పరంగా శ్రీ రంగనాథ స్వామికి 108 గంగాళాల పాయసం సమర్పించారు.

15న గిరిజన సమూహాలతో సమావేశం

ఒంగోలు సెంట్రల్: జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 15న గిరిజన సమూహాల (పీవీటిజీఎస్)తో యర్రగొండపాలెం మినీ గురుకులంలో సమావేశం నిర్వహిస్తామని పీవీ జిల్లా గురిజన సంక్షేమ అధికారి పి. జగన్నాథరావు తెలిపారు. ఆయా తెగల వారు కార్యక్రమంలో పాల్గొనాలని డీటీడబ్ల్యుఓ జగన్నాథరావు ఒక ప్రకటనలో కోరారు కోరారు.

భారతీయ ఔన్నత్యాన్ని చాటిన వివేకానంద



ఒంగోలు: వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శ్యామ్ సునీల్



ఒంగోలు: నివాళులర్పిస్తున్న నాయకులు



ఒంగోలు: మాట్లాడుతున్న సంఘ బాధ్యులు



వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ రవి.

ఒంగోలు సెంట్రల్: హిందూ ధర్మం, భారతీయ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని వక్తలు అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, విశ్వ హిందూ పరిషత్, ఆపస్ ఆధ్వర్యంలో దామోదర సంజీవయ్య కొత్త కూరగాయల మార్కెట్‌లోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద 161వ జయంతి నిర్వహించారు. తడిక మళ్ల హరి ప్రసాద్ రావు, రావినూతన రాం ప్రసాద్, మల్లికార్జున రావు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద మార్గం అనుసరణీయం

ఒంగోలు సెంట్రల్: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నగరంలోని కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వివేకానంద విగ్రహానికి బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు పువ్వాడి దామోదర్ చౌదరి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవి శివా రెడ్డి మాట్లాడుతూ యువతకు ఆదర్శవంతమైన నాయకుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. బొద్దులూరి ఆంజనేయులు, తలుపుల నాయక్, నాగ శేషు, దేగ సురేష్, ధనిశెట్టి రాము నాయుడు, సీతారామయ్య పాల్గొన్నారు.

సెంట్రల్: యువత తమ శక్తి యుక్తులను ఉపయోగించుకోవాలని పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం. లక్ష్మణరావు అన్నారు. వివేకానంద స్వామి జయంతి సందర్భంగా శుక్రవారం పొగాకు బోర్డు కార్యాలయంలో వివేకానంద చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఎస్ఎల్ శ్రీనివాస ప్రసాద్, ఏ.ఎస్ కొవి రామక్రిష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

యువత శక్తివంతులు కావాలి

నాగులుప్పలపాడు: భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటడానికి యువత నడు బిగించి శక్తిమంతులు కావాలని మండల విద్యాశాఖాధికారి రవి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహిస్తున్న క్రమంలో శుక్రవారం ఉప్పుగుండూరు వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. సభ్యులు శంకరరావు, శ్రీనివాసరావు ఉన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

ఒంగోలు: నైపుణ్య అభివృద్ధి, ఔత్సాహిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనశిక్షణ సంస్థాన్ శుక్రవారం తమ కార్యాలయంలో స్వామి వివేకానంద 161వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం సంస్థాన్ డైరెక్టర్ కె.శ్యామ్‌సునీల్ మాట్లాడుతూ దేశ సంస్కృతి, సనాతన ధర్మం, వారసత్వ సంపద గురించి ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడన్నారు. ఆయన బోధనలు యువతకు మార్గదర్శకమన్నారు.



ఒంగోలు: సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తున్న సూర్యకళ్యాణ్ చక్రవర్తి

క్విస్ కాలేజీలో..

స్థానిక వెంగముక్కలపాలెంలోని క్విస్ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే, సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కాలేజీ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి , కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.దక్షిణామూర్తి పాల్గొని సంబరాలను ప్రారంభించారు. విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూత్ కోఆర్డినేటర్ ధనమూర్తి పర్యవేక్షించారు.

ఘనంగా శ్రీసరస్వతి విద్యా సంస్థల వార్షికోత్సవం



విద్యార్థులను సత్కరిస్తున్న ఒంగోలు ఎంపీ మాగుంట , నగర మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు: శ్రీసరస్వతి విద్యా సంస్థల 33వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. చెరువుకొమ్ముపాలెంలోని బ్రాంచిలో జరిగిన కార్యక్రమానికి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఉత్తమ బోధన అందిస్తూ అందరి ఆదరాభిమానాలను చూరగొంటుందంటూ ప్రశంసించారు. ఇటీవల ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలను విద్యా సంస్థల చైర్మన్ రమణారెడ్డి వివరించారు. అనంతరం వారిని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాతలు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. మద్దిశెట్టి శ్రీధర్, పి.ప్రకాష్‌బాబు, కార్పొరేటర్ ఈదర సురేష్‌బాబు, నియంతకుమారి, గొర్రెపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర పోటీలను తిలకించిన కలెక్టర్



ఆడుదాం ఆంధ్ర పోటీలను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

చీమకుర్తి: ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పరిశీలించారు. శుక్రవారం చీమకుర్తి ప్రభుత్వ హై స్కూలు ప్రాంగణంలో మున్సిపాలిటీ పరిధిలో పాల్గొన్న క్రీడాకారులతో మాట్లాడారు. పోటీల నిర్వహణతీరుపై కమిషనర్ ఫజులుల్లాతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నాగులుప్పలపాడు: మదాసు కృష్ణమూర్తి మెమోరియల్ ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు గ్రామంలో నిర్వహించ తలపెట్టిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు శనివారం నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మాదాసు రాంబాబు తెలిపారు. సంక్రాంతి కానుకగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రూ.10116, 7116, 5116, 3116 బహుమతులుగా అందిస్తామ తెలిపారు. ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, కొంజేటి సురేష్, పెంట్యాల శ్రీను తదితరులున్నారు.



ఉప్పుగుండూరు: వాలీబాల్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న నిర్వాహకులు

ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ



ప్రమాదానికి గురైన అద్దంకి డిపో ఆర్టీసీ బస్సు



బస్సును వెనుక నుంచి ఢీకొట్టిన లారీ

- నలుగురికి స్వల్పగాయాలు
- తప్పిన పెనుప్రమాదం

మద్దిపాడు: ఆర్టీసీ బస్సును లారీ ఢీకొన్న ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్పగాయాలైన ఘటన శుక్రవారం సాయంత్రం మండల కేంద్రం మద్దిపాడు ఫ్లైఓవర్ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు ఒంగోలు నుంచి అద్దంకి వెళుతున్న డబుల్ స్టాప్ బస్ మద్దిపాడు సర్వీసు రోడ్డులో వెళ్లాల్సి ఉండగా డ్రైవర్ పొరపాటున ఫ్లైఓవర్ పైకి వెళుతూ ఉండగా మద్దిపాడు స్టాప్‌కు సర్వీస్ రోడ్డులో వెళ్లాలని ప్రయాణికులు చెప్పారు. దీంతో డ్రైవర్ బస్సును రివర్స్ గేర్ వేసి వెనక్కు తీసుకువెళుతుండగా వెనుక నుంచి విజయవాడ వైపు వెళుతున్న బొగ్గు లారీ ఆర్‌టీసీ బస్సును వెనుక భాగంలో ఢీకొంది. ఈక్రమంలో బస్సులో ప్రయాణిస్తున్న ఒంగోలుకు చెందిన శ్రీకాంత్ అనే యువకునికి తలపై స్వల్పగాయాలు కాగా అద్దంకి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన శోభ అనే మహిళకు ముక్కు నుంచి రక్తం కారింది. సంతనూతలపాడు మండలం బండివారి పాలేనికి చెందిన రామేశ్వరరావు అనే వృద్ధునికి వెన్నెముక దగ్గర ఒత్తుకు పోవడంతో నడవలేని పరిస్థితి నెలకొంది. బస్సు కండక్టర్ బల్లికురవ మండలం కొప్పెరపాడుకు చెందిన గౌతమి చేతి మణి కట్టు వద్ద ఎముక చిట్లినట్లు సమాచారం . క్షతగాత్రులను 108 ద్వారా ఒంగోలు జీజీహెచ్‌కి తరలించారు. పండగ సెలవులకు ఇళ్లకు వెళుతున్న విద్యార్థిలు చాలామంది బస్సులో ఉన్నారు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సును ఢీకొన్న లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. మద్దిపాడు పోలీసులు, హైవే పెట్రోలింగ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

క్షతగాత్రులను పరామర్శించిన బాపట్ల ఎంపీ



క్షతగాత్రులను పరామర్శిస్తున్న బాపట్ల ఎంపీ నందిగం సురేష్

మద్దిపాడు: లారీ, బస్సును మద్దిపాడు ఫ్లైఓవర్ వద్ద ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన వారిని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ శుక్రవారం పరామర్శించారు. ఒంగోలులో పార్టీ కార్యక్రమానికి వెళుతన్న క్రమంలో ప్రమాదం జరగడం చూసిన ఎంపీ వెంటనే ఘటనా స్థలం వద్దకు చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం వారికి తక్షణ వైద్య సహాయం అందించాలని జిల్లా ఉన్నతాధికారులకు ఫోన్‌లు చేసి ఆదేశాలు జారీ చేశారు. 108 ద్వారా క్షతగాత్రులను తరలించే వరకు ఆయన ఘటనా స్థలంలోనే ఉండి పర్యవేక్షించారు.

ఎస్ఎస్‌ఏ సిబ్బందికి విరాళాలు

చీమకుర్తి: ఎస్ఎస్ఏలో సీఆర్‌పీలుగా పనిచేస్తున్న సిబ్బందికి, హైస్కూళ్లలోని పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్‌లకు, మున్సిపల్ వర్కర్‌లకు యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం అండగా నిలబడి విరాళాలను అందించింది. శుక్రవారం ఎంఈఓ-1,2 వెంకటేశ్వర రెడ్డి, శివాజీతో పాటు జేవీవీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బీ.జవహర్ చేతుల మీదుగా విరాళాలను అందించారు. డి.వీరాంజనేయులు, టీచర్‌లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

కొత్తపట్నం: మండలంలో మడనూరు సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో శనివారం విద్యుత్‌ను నిలిపివేస్తామని విద్యుత్ ఏడీ మోహన్‌రావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు నిలిపివేస్తామన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు నోటీసులు

ఒంగోలు రూరల్: రాష్ట్రంలో ఎస్మా అమల్లో ఉన్న నేపథ్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఒంగోలు తహసీల్దార్ నోటీసులు జారీ చేశారు. శుక్రవారం రాత్రి ఇంకా విధుల్లో కొందరు కార్యకర్తలు, ఆయాలు పాల్గొనకపోవడంతో కరవది వీఆర్‌వో నోటీసులు అందజేశారు. జీతాల పెంపు విషయంలో పట్టువిడుపు ఉండాలని కరవది వీఆర్‌వో జగదీష్‌బాబు, కరవది సెక్టార్‌లోని అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు తెలిపారు.

సంఘాల బలోపేతానికి కృషి

ఒంగోలు సెంట్రల్: రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి జిల్లాలోని రైతు భరోసా కేంద్ర స్థాయిలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు, విస్తరణాధికారులు, సాంకేతిక సహాయకులు కృషి చేయాలని ఆత్మ పీడీ అన్నపూర్ణ కోరారు. ఒంగోలు డీఆర్‌సీలో ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. సాగు ఖర్చు, నికర ఆదాయం వివరాలను సంబంధించిన అన్ని వివరాలు సేకరించి తగిన విధంగా రైతులకు సూచనలు ఇవ్వాలని చెప్పారు.

అభివృద్ధి చేయలేకే మత రాజకీయాలు

ఒంగోలు టౌన్: మరోసారి అధికారం చేపట్టాలనే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా దేశమంతా మతం మత్తు చల్లుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. శుక్రవారం మాట్లాడుతూ దేశ ప్రజల మధ్య మత విద్వేషాలను రాజేసేందుకు కుయుక్తులు పన్నుతున్న ఆ పార్టీని ఓటు అనే ఆయుధంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రామ మందిరం పేరుతో దేశంలోని అన్నీ రామాలయాలకు అక్షతలను పంపిస్తూ హిందుత్వాన్ని మరింత రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. గత పదేళ్లుగా అధికారంలో ఉండి దేశాభివృద్ధికి మోదీ చేసిందేమీ లేకపోవడం వల్లనే మతరాజకీయాలు చేస్తోందన్నారు. ఎంఎల్ నారాయణ, పీవీఆర్ చౌదరి, కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం

ఒంగోలు రూరల్: క్రీడలు మానసిక దృఢత్వాన్ని అందిస్తాయని కరవది ఎంపీటీసీ మన్నె శ్రీనివాసరావు అన్నారు. గణపతి యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో కరవది రైలుపేటలో జరుగుతున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరావు వాలీబాల్ టోర్నమెంట్ రాష్ట్రస్థాయి పోటీలను ఎంపీటీసీ, సర్పంచ్ ప్రారంభించారు. అఖిలభారత యువజన సమాఖ్య 73వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలను ఏఐవైఎఫ్ నిర్వాహకులు ప్రారంభించారు. జి.రవి, ఎం.తిమోతి, సురేష్, అంపైర్‌లుగా నిర్వహించారు.

రైజ్ కాలేజీలో ఘనంగా ఎత్నిక్‌డే సంబరాలు



భోగిమంటలు శిద్దా హనుమంతరావు తదితరులు



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

ఒంగోలు: స్థానిక రైజ్ ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలో శుక్రవారం ఎత్నిక్‌డే సంబరాలు ఘనంగా జరిగాయి. ముందుగా భోగి మంటలు వెలిగించి సంబరాలను ప్రారంభించారు. రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ కార్యదర్శి శిద్దా హనుమంతరావు మాట్లాడుతూ సంస్కృతి పట్ల లోతైన అవగాహన కలిగిన వారికి సహనం, ఆసక్తి వంటి గుణాలు అలవడుతాయన్నారు. రాగ సంస్థ ఆధ్వర్యంలో ఎత్నిక్‌డే సంబరాలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని వైస్ చైర్మన్ శిద్దా సూర్యప్రకాశరావు పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా విద్యార్థులకు సంస్కృతి పట్ల ప్రత్యేక అవగాహన కలిగించాలన్న సంకల్పంతో

ఎత్నిక్‌డేని జరుపుతున్నట్లు రైజ్ గౌరవ చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నార్ పేర్కొన్నారు. రాగ ప్రత్యేక సలహాదారులు శిద్దా ప్రవల్లిక మాట్లాడుతూ విద్యార్థినుల వికాసం కోసం ప్రత్యేకంగా రాగా సంస్థను ఏర్పాటుచేశామని, దానిని విద్యార్థినులు వినియోగించుకుంటున్న తీరు సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ వాతావరణం ప్రధాన అంశంగా భోగిమంటలు, కోలాటం, గంగిరెద్దు విన్యాసం, చిలుక జోస్యం, గ్రామీణ మిఠాయి తినుబండారాలు, రంగవల్లులు, గాలిపటాల విన్యాసాలు మొదలైనవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శిద్దా సూర్యకుమారి, శిద్దా హనుమంతరావు, శిద్దా పుష్పలత, శిద్దా సూర్యప్రకాశరావు, శిద్దా శోభారాణి, కాలేజీ కోశాధికారి శిద్దా భరత్, రాగ ప్రత్యేక సలహాదారులు శిద్దా ప్రవల్లిక, డైరెక్టర్ డాక్టర్ ఏవీ భాస్కరరావు, ప్రిన్సిపాళ్లు డాక్టర్ కేవీ సుబ్రహ్మణ్యం , జేవీ రమేష్‌బాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

నాగులుప్పలపాడు: సంక్రాంతి పండగ సందర్భంగా వాసవి క్లబ్, సంతూర్ సహకారంతో శుక్రవారం ఉప్పుగుండూరు గ్రామంలో నిర్వహించిన నాగులుప్పలపాడు, చినగంజాం, కొరిశపాడు, ఇంకొల్లు మండలాల స్థాయి ముగ్గుల పోటీలు అలరించాయి. సుమారు 30 మంది పాల్గొనగా న్యాయ నిర్ణేతలు నలుగురు విజేతలను ఎంపిక చేశారు. శిద్దా సూర్యప్రకాశరావు సతీయణి జయశ్రీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కొంజేటి సురేష్ మాట్లాడారు. ప్రథమ బహుమతి పొందిన చినగంజాం మండలానికి చెందిన నాతా మధవికి ఎల్ఈడీ టీవీ, ఇంకొల్లు మండలానికి చెందిన మణిమంజరికి ద్వితీయ, ఉప్పుగుండూరుకు చెందిన అమరా సుప్రజ తృతియ, నిడమానూరు గ్రామానికి చెందిన పద్మావతికి చతుర్ధ బహుమతి బహూకరించారు. సంతూర్ ఏజెంట్ బాలకృష్ణ, అమరా వేణు, పులకఱం రాజేష్, చంద్రశేఖర్ గుప్తా, తెలగతోటి శ్యామ్యూల్, దిలీప్, దినేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి సంక్రాంతి సంబరాలు

ఒంగోలు మెట్రో : స్థానిక గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఈనెల 13, 14, 15, తేదీల్లో నిర్వహిస్తున్నట్లు గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆరిగ శ్రీనివాసరావు తెలియజేశారు. పూర్తిగా గ్రామీణ వాతావరణంలో మన సంక్రాంతి పండగ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించే విధంగా శనివారం నుంచి ముగ్గులు పోటీలు, 14 పరుగు పందెం, సైక్లింగ్, మ్యూజికల్ చైర్స్, పాటల పోటీలు, షటిల్ డాన్స్, డ్రాయింగ్, స్కిప్పింగ్ జరుగుతాయన్నారు. 15వ తేదీ సోమవారం వకృత్వ పోటీలు క్రికెట్ బాల్ అండ్ బక్కెట్ పోటీల నిర్వహణ, 15వ తేదీ సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటుగా బహుమతి ప్రదాన సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

నేడు జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్

ఒంగోలు: ఏజ్‌లెస్ యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్ స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహం పక్కన ఖాళీ స్థలంలో నిర్వహిస్తున్నట్లు ఆర్ ఎస్సై వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్కిడ్స్ ఉన్నత పాఠశాలలో ఏజెల్ఎస్ యూత్ అసోసియేషన్ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 12 సంవత్సరాల నుంచి ఈ టోర్నమెంట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయిలో మొత్తం 32 టీములు వచ్చాయని, శనివారం సాయంత్రం 7గంటలనుంచి మరునాడు పోటీలు ముగిసేవరకు నిరంతరాయంగా పోటీలు ఉంటాయన్నారు. ఆర్కిడ్స్ అధినేత అజయ్‌కుమార్ తెలిపారు. గేరా అజయ్ కుమార్, యం.తిరుపతిరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, వై.శ్రీను, వెంకట సుబ్బారావు, వైఎస్ దిగ్విజయ్, తాతాచారి పాల్గొన్నారు.

ఏబీఎం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



సమావేశంలో పాల్గొన్న ఏబీఎం పూర్వ విద్యార్థులు

ఒంగోలు: స్థానిక ఏబీఎం జూనియర్ కాలేజీ 1970-72 ఇంటర్ విద్యార్థులు శుక్రవారం కాలేజీలో ఆత్మీయంగా కలుసుకున్నారు. 52 సంవత్సరాల క్రితం తాము కాలేజీని వీడినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారంతా కాలేజీలోని తరగతి గదిలో చేరి చిన్ననాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఎంఎస్ రవికుమార్ పర్యక్షించారు.

అసమానతలు తొలిగితేనే సమసమాజం

ఒంగోలు టౌన్: అసమానతలు తొలిగినప్పుడే సమసమాజం సాధ్యమవుతుందని నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఎల్బీజీ భవన్‌లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) కేలండర్ ఆవిష్కరించారు. కుల నిర్మూలన కోసం పరిశ్రమిస్తున్న సంస్థలను ప్రోత్సాహించాలని పిలుపునిచ్చారు. సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలు అభివద్ధి చెందకుండా దేశం ప్రగతి పథంలో పయనించడం సాధ్యం కాదని ఏపీ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కాకి కృపారావు చెప్పారు. జాలా అంజయ్య, జవాజి రాజు, చీకటి శ్రీనివాసులు, మోజేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల ముంగిట జగనన్న ఆరోగ్య సురక్ష

ఒంగోలు రూరల్: పేద, బడుగు, వర్గాల ఆరోగ్య సంరక్షనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లిఖార్జునరెడ్డి అన్నారు. కరవది సచివాలయంలో సర్పంచ్ డి.కోటేశ్వరరావు అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ సుందర్‌ప్రసాద్, సూపర్‌వైజర్ ఎలజబెత్‌రాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగాళోత్సవం

ఒంగోలు మెట్రో: ఆండాళ్ల గోష్టి నిర్వహిస్తున్న తిరుప్పావై వ్రతంలో శ్రీకృష్ణ పరమాత్మ ప్రత్యక్షమైన దివ్యమైన రోజును పురస్కరించుకుని గాంధీరోడ్డులోని గీతా మందిరంలో భక్తబృందం గంగాళోత్సవం ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తిరుప్పావై పాశురాలలో 27వ రోజు కూడారై వెళ్ళుమ్ పాశురంగా ప్రసిద్ధి పొందిన పాశురం విశిష్టతను ప్రకాశం జిల్లా రచయితల సంఘం పొన్నూరు వేంకట శ్రీనివాసులు వివరించారు.